క్లుప్తంగా

సైడు కాలువ నిర్మాణానికి శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ చంద్రశేఖర్

చీమకుర్తి: పేర్నమిట్ట పరిధిలోని 40వ డివిజన్‌లో రూ.10 లక్షలతో సైడు కాలువ నిర్మించేందుకు స్థానిక కార్పొరేటర్ తేళ్ల చంద్రశేఖర్ ఆదివారం శంకుస్థాపన చేశారు. స్థానికుల విజ్ఞప్తి మేరకు సైడు కాలువ నిర్మిస్తున్నట్లు ఆయన తెలిపారు. స్థానిక పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మసీదు నిర్మాణానికి శంకుస్థాపన



మసీదు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న దుంపా చెంచిరెడ్డి

చీమకుర్తి: సంతనూతలపాడులోని జగనన్న నగర్‌లో నూతనంగా మసీదు నిర్మించేందుకు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి ఆదివారం శంకుస్థాపన చేశారు. ముస్లిం సంఘ జిల్లా నాయకుల సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించగా, ఎంపీపీ బీ విజయ, జెడ్పీటీసీ దుంపా రమణమ్మ, సర్పంచ్ దర్శి నాగమణి, సొసైటీ ప్రెసిడెంట్ దుంపా యలమందారెడ్డి, వైస్ ఎంపీపీ టీ రాగమ్మ, కోఆప్షన్ మెంబర్ షేక్ రహంతుల్లా, స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

'మద్దులూరి' కుటుంబ సభ్యులకు ఎంపీ పరామర్శ



ఒంగోలు మెట్రో: స్థానిక లాయర్‌పేటకు చెందిన ప్రముఖ బిల్డర్, సత్య పార్వతి కన్‌స్ట్రక్షన్ మేనేజింగ్ డైరెక్టర్ మద్దులూరి రాంబాబు ఈ నెల 12న మృతి చెందారు. ఆయన కుటుంబ సభ్యులను ఆదివారం ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి పరామర్శించారు. రాంబాబు చిత్రపటానికి నివాళులర్పించి సంతాపం తెలియజేశారు. ఏఎంసీ మాజీ చైర్మన్ బత్తిన ఘనశ్యామ్, కార్పొరేటర్ శాండిల్య, మాజీ కార్పొరేటర్ జ్వాలాపతి, సుబ్బయ్య శర్మ, బ్రాహ్మణ ప్రముఖులు పాల్గొన్నారు.

గ్యాస్ సిలిండర్, కుర్చీలు వితరణ



గ్యాస్ సిలిండర్ అందజేస్తున్న సర్పంచ్ భర్త ముసలారెడ్డి

రంగాయపాలెం(కొత్తపట్నం): మండలంలోని పాదర్తి గ్రామానికి చెందిన పిట్టు కృష్ణయ్యకు సర్పంచ్ గాలి స్వరూప ఆదివారం గ్యాస్ సిలిండర్ అందజేశారు. గీత ప్రవల్లిక ఆర్ట్స్ నాటక సమాజం నిర్వాహకులకు కుర్చీలు పంపిణీ చేశారు. దాత, సర్పంచ్ స్వరూప, భర్త గాలి ముసలారెడ్డిని గీత ప్రవల్లిక ఆర్ట్స్ ప్రధాన కార్యదర్శి నిమ్మల శ్రీను, షేక్ అజీమ్, కమిటీ అడ్వైజర్ టి.శ్రీను అభినందించారు.

భగవద్గీత పోటీల్లో విజేతలకు బహుమతులు

మార్కాపురం టౌన్: విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఆదివారం భగవద్గీత జిల్లా స్థాయి కంఠస్థం పోటీలు పట్టణంలోని వెంకచ్చమ్మ గుడి ఆవరణలో నిర్వహించారు. ఈ పోటీలకు మార్కాపురంతోపాటు గిద్దలూరు, యర్రగొండపాలెం, త్రిపురాంతకం ప్రాంతాల నుంచి 60 మంది విద్యార్థులు పాల్గొన్నారు. గెలుపొందినవారికి బహుమతులు అందించారు. జిల్లా అధ్యక్షులు వీరారావు, కోశాధికారి గోరంట్ల వెంకటరెడ్డి, కార్యదర్శి రమణ, గురుస్వామి కోటేశ్వరరావు, చలపతి, మల్లికార్జునరావు పాల్గొన్నారు.

క్రేన్ ఢీకొని తండ్రీకొడుకులకు గాయాలు

మార్కాపురం: బైక్‌ను క్రేన్ ఢీకొట్టడంతో తండ్రీకొడుకులకు గాయాలైన సంఘటన ఆదివారం స్థానిక చెరువుకట్టపై చోటుచేసుకుంది. పట్టణ ఎస్సై కోటేశ్వరరావు కథనం మేరకు.. తర్లుపాడు మండలం కేతగుడిపి గ్రామానికి చెందిన ఇసాకు తన భార్య తిరుపతమ్మ, కుమారుడుతో కలిసి క్రిస్మస్ పండగకు దుస్తులు కొనేందుకు ఆదివారం మధ్యాహ్నం మార్కాపురం వచ్చాడు. సాయంత్రం స్వగ్రామానికి వెళ్తుండగా చెరువుకట్టపై వీరి బైక్‌ను క్రేన్ ఢీకొట్టడంతో ఇసాకు, ఆయన కుమారుడికి గాయాలయ్యాయి. తిరుపతమ్మ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

ఒంగోలు రూరల్: మానవాళికి రక్షణ కల్పించుటకే ఏసుక్రీస్తు మానవ స్వరూపుడిగా భూమిపై జన్మించారని బేతేల్ మినీస్ట్రీస్ ఫౌండర్ కుమారి జి.బేబి స్టార్ చెప్పారు. సెమీ క్రిస్మస్ సందర్భంగా కరవది, చేజర్ల, దేవరంపాడు గ్రామాల్లో నిర్వహించిన ప్రత్యేక ఆరాధనల్లో ఆమె మాట్లాడారు. కోయంబత్తూరుకు చెందిన శ్యాముల్ పీటర్ మాట్లాడుతూ.. క్రైస్తవమంటే మతం కాదు మార్గమని, మంచి నడవడికను నేర్పుతుందన్నారు. పాస్టర్ సీహెచ్ విక్టర్‌పాల్ మాట్లాడుతూ.. దేవుని ఆజ్ఞలను ఆచరించడం వల్ల మంచి మార్గంలో నడిచే వీలు కలుగుతుందన్నారు. కార్యక్రమాల్లో చేజర్ల పాస్టర్ ఇశ్రాయేలు, దేవరంపాడు పాస్టర్ శేఖర్ మాట్లాడారు. అనంతరం క్రీస్తు జననం నాటికను ప్రదర్శించారు. 10వ తరగతి మంచి మార్కులతో ఉత్తీర్ణులైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. త్రోవగుంటలో దాసుబాబు, ఉలిచిలో శేఖర్‌బాబు, గుండాయపాలెంలో నాగేంద్రరావు, కరవది బెతానీయ చర్చిలో సుధాకర్‌బాబు, తూర్పుహరిజనవాడ ఎష్కోలు చర్చిలో ప్రార్థనలు నిర్వహించారు.

కరవది బైబిల్ మిషన్ చర్చిలో గుంటూరు గవర్నింగ్ బాడీ మెంబర్, జిల్లా ఇన్‌ఛార్జ్ ప్రభాకర్‌కుమార్ దైవ సందేశం ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ.. క్రీస్తు తమ హృదయాల్లో జన్మించినప్పుడే నిజమైన క్రిస్మస్ అని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాస్టర్ అవినాష్, ప్రభాత్, గాయని మేరిస్టెల్లా పాల్గొన్నారు. బేతేల్ యూత్, బైబిల్ మిషన్ యూత్ ఆధ్వర్యంలో క్యారల్స్ నిర్వహించారు.



క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తున్న బేబీస్టార్, విక్టర్‌పాల్

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

నాగులుప్పలపాడు: సమస్త మానవళికి శాంతి సందేశం అందించిన క్రీస్తు పుట్టుక చాలా గొప్పదని ఎన్ఆర్ఐ రాజీవ్ దంపతులు అన్నారు. మద్దిరాలపాడు ఎస్సీకాలనీ క్రీస్తు సంఘంలో ఆదివారం జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో వారు పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం పాస్టర్ మార్కు, ఐజాక్ క్రీస్తు సందేశం అందించారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన నాటికలు అలరించాయి. చర్చిలోని మహిళలకు రాజీవ్ మౌనిక దంపతులు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకుడు జమండ్లమూడి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



దుస్తులు పంపిణీ చేస్తున్న రాజీవ్, మౌనిక దంపతులు

కొత్తపట్నం–కె.పల్లెపాలెం రోడ్డు పనులు వేగవంతం



కె.పల్లెపాలెంలో రూ.2.75 కోట్లతో నిర్మిస్తున్న రహదారి



మెటల్ రోడ్డు వేసిన దృశ్యం

కొత్తపట్నం: కొత్తపట్నం నుంచి కె.పల్లెపాలెం వరకు ఆర్అండ్‌బీ రోడ్డు పనులు వేగంగా సాగుతున్నాయి. మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి కృషితో రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం రూ.2.75 కోట్లు మంజూరు చేయగా గత నెలలో పనులు ప్రారంభించారు. మార్కెట్ యార్డ్ నుంచి కె.పల్లెపాలెం బీచ్ వరకు రూ.2.75 కోట్లతో డబుల్ రోడ్డుకు మార్కింగ్ ఇచ్చి ముమ్మరంగా పనులు చేస్తున్నారు. కె.పల్లెపాలెంలో 250 మీటర్ల సిమెంట్ డబుల్ రోడ్డు, బొమ్మిశెట్టి సీతమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి ఎస్సీ కాలనీ వరకు 500 మీటర్ల సిమెంట్ డబుల్ రోడ్డు వేస్తున్నారు.

ఒంగోలు నగరం నుంచి నిత్యం బీచ్‌కు వచ్చే వారితో రద్దీగా ఉండే ఈ రహదారిని అభివృద్ధి చేయడం ద్వారా ట్రాఫిక్ సమస్య తీరనుంది. నెల రోజుల్లో రహదారి నిర్మాణ పనులు పూర్తి చేస్తామని ఆర్అండ్‌బి ఏఈ శ్రీకాంత్ తెలిపారు.

ఒంగోలు వాసికి నైజీరియా హానరీ చీఫ్ అవార్డు

- ఘనంగా సత్కరించిన వైఎస్సార్ సీపీ నేతలు, స్నేహితులు

ఒంగోలు:జీవీపీటీ పూర్వ విద్యార్థి కండే వెంకటేశ్వర్లుకు నైజీరియా హానరీ చీఫ్ అవార్డు దక్కిన సందర్భంగా స్థానిక లాయరుపేటలో వైఎస్సార్ సీపీ నాయకులు, డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణ కార్యాలయంలో ఆయన స్నేహితులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కండే వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. నైజీరియా ప్రభుత్వం ఏటా ప్రగతిలో భాగస్వాములైన తమ దేశస్తులతో పాటు విదేశీయులకు చీఫ్ అవార్డు ఇస్తుందన్నారు. అటువంటి అవార్డు దక్కిన తొలి తెలుగు వ్యక్తిగా సంతోషంగా ఉందన్నారు. తాను ఒంగోలు వాసినని, 4వ తరగతి వరకు ఒంగోలులోనే విద్యాభ్యాసం సాగిందన్నారు. హైదరాబాద్‌లో ప్రింటింగ్ టెక్నాలజీ కోర్సులో డిప్లొమా చేసి ఉద్యోగం నిమిత్తం 2004లో దుబాయ్ వెళ్లానని, తల్లి కోరిక మేరకు ప్రభుత్వ ఉద్యోగం చేయాలనే ఆకాంక్షతో రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా కరెన్సీ ముద్రణ సంస్థలో ప్రభుత్వ ఉద్యోగంలో చేరానన్నారు. 2008 తర్వాత నైజీరియా, దుబాయ్‌లో వివిధ కంపెనీలో పనిచేశానన్నారు. దుబాయ్ నుంచి ఆఫ్రికా ఖండంలోని 25 దేశాలకు ప్యాకేజింగ్ ఉత్పత్తులను అందిస్తూ నమ్మకమైన విక్రయదారుగా ఉండటంతో అవార్డు వరించిందని వివరించారు. డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణ, పొగాకు ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య చైర్మన్ వాకా బసివిరెడ్డి మాట్లాడుతూ.. తమ స్నేహితుడు హానరీ చీఫ్ అవార్డు(మన దేశంలో పద్మశ్రీ వంటిది) అందుకోవడం ఆనందంగా ఉందని, ఆంధ్రప్రదేశ్‌లో కూడా పరిశ్రమ స్థాపించి యువతకు ఉపాధి కల్పించాలని ఆకాంక్షించారు.



కండే వెంకటేశ్వర్లును సత్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు, స్నేహితులు

శ్రీప్రసన్నాంజనేయస్వామి దేవస్థానం చైర్మన్ ఈదుపల్లి గురునాథం, 34వ డివిజన్ కార్పొరేటర్ ఆదిపూడి గిరిజా శంకర శాండిల్య, వైఎస్సార్ సీపీ ట్రేడ్ యూనియన్ నగర అధ్యక్షుడు పి.గోవర్ధన్‌రెడ్డి, ఒంగోలు సూపర్‌బజార్ చైర్మన్ బొమ్మిరెడ్డి శంకరరెడ్డి, డైరెక్టర్ వల్లెపు మురళి, 43వ డివిజన్ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు కండే రమణయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా నగర సంకీర్తన



ప్రత్యేక అలంకరణలో గంగాభవాని అమ్మవారు



త్రిపురాంతకంలో నగర సంకీర్తన నిర్వహిస్తున్న భక్తులు



బేస్తవారిపేట: ప్రత్యేక అలంకరణలో కోటా సత్యమాంబదేవి

త్రిపురాంతకం: ముక్కోటి ఏకాదశి, ఏకాహం సందర్భంగా ఆదివారం ఆలయాల్లో ప్రత్యేక పూజలు, నగర సంకీర్తన కార్యక్రమాలు నిర్వహించారు. త్రిపురాంతకంలోని శ్రీ సీతారామస్వామి ఆలయం, శ్రీ కోదండరామస్వామి ఆలయంలో ధనుర్మాసం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా హరేరామ హరే కృష్ణ ఏకాహం నిర్వహించారు. నగర సంకీర్తన భక్తజనులు వైభవంగా నిర్వహించి అనంతరం భక్తులకు ప్రసాదాలు అందజేశారు.

బాలా త్రిపురసుందరీ దేవికి పూజలు

బాలా త్రిపురసుందరీ దేవి, శ్రీపార్వతి సమేత త్రిపురాంతకేశ్వరస్వామి ఆలయాల్లో ఆదివారం పెద్ద సంఖ్యలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. బాలా త్రిపురసుందరీ దేవి ఆలయంలో కుంకుమార్చనలు, త్రిపురాంతకేశ్వరస్వామికి అభిషేకం చేశారు. తెల్లవారుజాము నుంచి భక్తులు అమ్మవారు, స్వామివారి దర్శనం కోసం బారులు తీరారు.

కోటా సత్యమాంబదేవి..

బేస్తవారిపేట: మండలంలోని గొట్టమిండ్ల కోటా సత్యమాంబదేవి, బేస్తవారిపేట, పాపాయిపల్లె గ్రామాల్లోని పోలేరమ్మ ఆలయాల్లో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కోటా సత్యమాంబదేవి ఆలయంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. అమ్మవారికి అర్చనలు, సహస్రనామ, కుంకుమపూజలు, అఖండహారతి పూజలు చేశారు. పలు గ్రామాల భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

తాళ్లూరు (ముండ్లమూరు): జిల్లాలో ప్రసిద్ధి గాంచిన గుంటి గంగాభవాని అమ్మవారికి భక్తులు ఆదివారం విశేష పూజలు నిర్వహించారు. పొంగళ్లు పొంగించి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. వై. కొండారెడ్డి కుటుంబ సభ్యులు అమ్మవారికి పొంగళ్లు పొంగించి 150 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. చైర్మన్ కొసన గురుబ్రహ్మం సౌకర్యాలను ఏర్పాటు చేశారు.

వేడుకగా శ్రీవారి శాంతి కల్యాణం

రేగడపల్లి(కొనకనమిట్ల): మండలంలోని వాగుమడుగు పంచాయతీ రేగడపల్లి గ్రామంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని శనివారం రాత్రి శాంతి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో శ్రీవారి ఉత్సవమూర్తుల గ్రామోత్సవం నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.



వైభవంగా అయోధ్య అక్షతల నగరోత్సవం



అక్షతల నగరోత్సవంలో పాల్గొన్న భక్తులు

పొదిలి: శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్రం అయోధ్య నుంచి వచ్చిన పవిత్ర అక్షతల నగరోత్సవం ఆదివారం పొదిలిలో వైభవంగా నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన వాహనంతోపాటు భక్తులు అక్షతలను తలపై మోస్తూ నగరోత్సవంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. జై శ్రీరామ్ నినాదాలతో పొదిలి వీధులు మార్మోగాయి. కార్యక్రమంలో కుప్పం ప్రసాద్, వాకా వెంకటరెడ్డి, గునుపూడి భాస్కర్, యక్కలి శేషగిరిరావు, పందిటి మురళి, శ్రావణి వెంకటేశ్వర్లు, సామి రాజా పాల్గొన్నారు.

భారతి సిమెంట్స్ ఆధ్వర్యంలో కేక్‌ల బహూకరణ

పొదిలి: క్రిస్మస్ పర్వదినం సందర్భంగా పట్టణంలోని చర్చిలకు భారతి సిమెంట్స్ ఆధ్వర్యంలో కేక్‌లు బహుకరించారు. ఆదివారం రాత్రి డిప్యూటీ మేనేజర్ ఎస్.వి.సుబ్బారెడ్డి, సేల్స్ ఆఫీసర్ సాంబశివారెడ్డి, వెంకటలక్ష్మీ ట్రేడర్స్ యాజమాన్యం వారు కేకులను ఆయా చర్చిలు, ప్రార్థన మందిరాల పాస్టర్లకు అందచేశారు. ఆనందంగా పండగ నిర్వహించుకోవాలని ఆకాంక్షిస్తూ ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో సిమెంట్ దుకాణాల యూనియన్ అధ్యక్షుడు బోనం పిచ్చిరెడ్డి, బోనం మోహనరెడ్డి, డాక్టర్ యర్రం వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

తాళ్లూరు (ముండ్లమూరు): మండలంలోని దారంవారిపాలెం గ్రామంలో ఆర్‌సీఎం చర్చిలో 30 మంది వృద్ధులకు ఆదివారం దుప్పట్లు పంపిణీ చేశారు. దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ కార్యాలయం మేనేజర్ మందునూరి విజయభాస్కరరెడ్డి కుమార్తె దీక్షితరెడ్డి పుట్టిన రోజు సందర్భంగా దళిత భముజన రీసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో చర్చిలో కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంచి పెట్టారు. డీబీఆర్‌సీ రీజినల్ కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు, చర్చి ఉపదేశి గోనబోయిన రోశయ్య, ఏరియా కోఆర్డినేటర్ గోపనబోయిన వెంకటరావు, సంఘ పెద్దలు ఆబోతు కొండయ్య, దార్ల పాల్‌కుమార్, క్రీస్తు సోదరులు పాల్గొన్నారు.



జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, బూచేపల్లి శివప్రసాదరెడ్డికి పుష్పగుచ్ఛం అందిస్తున్న దావీదు

బూచేపల్లికి కృతజ్ఞతలు

చీమకుర్తి: జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డిని మర్యాదపూర్వకంగా వైఎస్సార్ సీపీ జిల్లా విద్యార్థి విభాగం సెక్రటరీ అత్యాల దావీదు ఆదివారం కలిసి పుష్పగుచ్ఛం అందించారు. జిల్లా విద్యార్థి విభాగం సెక్రటరీగా తనను నియమించినందుకు కృతజ్ఞతగా శాలువా కప్పి బూచేపల్లి ఆశీసులు అందుకున్నారు. పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని దావీదు తెలిపారు. అతనితో పాటు బూచేపల్లి కుటుంబాన్ని కలిసిన వారిలో కౌన్సిలర్ తప్పెట బాబూరావు, అత్యాల కౌశిక్, పాటిబండ్ల జక్రయ్య, స్థానిక యువకులు ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో హనుమత్ వ్రతం

ఒంగోలు మెట్రో: మార్గశిర మాసం శుక్లపక్ష త్రయోదశి సందర్భంగా ఆదివారం నగరంలోని ఆంజనేయ స్వామి ఆలయల్లో హనుమత్ వ్రతాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్థానిక కేశవ స్వామి పేటలోని ప్రసన్న చెన్న కేశవస్వామి దేవస్థానంలో ప్రసన్న ఆంజనేయ స్వామి ఉపాలయం, లాయర్ పేటలోని చిట్టి ఆంజనేయ స్వామి మందిరం, మంగమూరు రోడ్డులోని పొలిమేర అభయాంజనేయ స్వామి దేవస్థానం, జిల్లా కోర్టు వద్ద దక్షిణ ముఖ ఆంజనేయ స్వామి ఆలయం, గద్దలగుంటలోని ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో, కేశవస్వామి పేటలోని వీరాంజనేయ స్వామి దేవాలయం, కొప్పోలు కార్యసిద్ధి ప్రసన్నాంజనేయ ఆలయ అర్చక స్వాములు అభిషేకాలు నిర్వహించి దర్శన భాగ్యం కల్పించారు. హనుమత్ వ్రత ప్రాశస్త్యాన్ని అర్చకులు వివరించి ఆశీర్వచనం అందించారు.



ప్రత్యేక అలంకరణలో ప్రసన్నాంజనేయ స్వామి

శ్రీరామ్ వైద్యశాలలో నూతన పరికరాలు

ఒంగోలు టౌన్: నగరంలోని శ్రీరాం సూపర్ స్పెషాలిటీ వైద్యశాలలో నూతన వైద్య పరికరాలను ఏర్పాటు చేసినట్లు డాక్టర్ చాపల వంశీకృష్ణ తెలిపారు. ఒంగోలు పరిసర ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించే లక్ష్యంతో త్రీడీ, ఫోర్‌డీ అల్ట్రా సౌండ్ స్కానింగ్, సీ ఆర్మ్ మెషిన్, లేప్రోస్కోపి మెషిన్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఆదివారం ఈ నూతన పరికరాలను సోషల్ వెల్ఫేర్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ కళావతి ప్రారంభించారు. అనంతరం డాక్టర్ వంశీకృష్ణ వైద్య పరికరాల ప్రత్యేకతలు వివరించారు. కార్యక్రమంలో వైద్యశాలకు చెందిన వివిధ విభాగాల వైద్య నిపుణులు చాపల శాంతకుమారి, నందలూరు సరయు, సౌమిత్ర పల్లవ్, జ్యోత్స్న, నాగిడి కుమార్, సానల ధీరజ్ బాబు, సున్నపు విజయ్‌కుమార్, హరికృష్ణ, సంతోష్, మేనేజర్ సుధాకర్ పాల్గొన్నారు.



నూతనంగా ఏర్పాటు చేసిన వైద్య పరికరాలను ప్రారంభిస్తున్న డాక్టర్లు

అవినీతి రహిత పాలనే ఎజెండా కావాలి

ఒంగోలు టౌన్: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అవినీతి రహిత పాలనే అన్ని రాజకీయ పార్టీల ఎజెండా కావాలని రాజ్యాంగ పరిరక్షణ వేదిక నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం సీవీఎన్ రీడింగ్ రూం ప్రాంగణంలో వేదిక కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వేదిక నాయకులు చావలి సుధాకర్ ప్రసంగిస్తూ.. రాజకీయ నాయకులు అధికారంలోకి వచ్చాక ఎన్నికల్లో ఖర్చు చేసిన సొమ్మును తిరిగి సంపాదించేందుకు అవినీతికి పాల్పడుతున్నారని చెప్పారు. డబ్బు, మద్యానికి ఓట్లను అమ్ముకుంటే నాయకులను నిలదీసే నైతిక హక్కు కోల్పోతారన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కు ప్రకారం విద్య, వైద్యం ఉచితంగా పొందేందుకు ప్రయత్నించాలని కోరారు. సింగంశెట్టి శివరామకృష్ణ, సంతవేలూరి కోటేశ్వరరావు, కరవది సుబ్బారావు, విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ పేరయ్య, తెలగతోటి సుబ్బారావు, మురళి తదితరులు ప్రసంగించారు.



అవినీతిపై కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న రాజ్యాంగ పరిరక్షణ వేదిక నాయకులు

ఆడుదాం ఆంధ్ర ప్రారంభం

యర్రగొండపాలెం: ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆదివారం స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద మారథాన్ 2కె రన్‌ను ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్, జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కె.ఓబులరెడ్డి జెండాను ఊపి ప్రారంభించారు. ప్రథమ స్థానంలో నిలిచిన డి.చాంద్‌బాషకు సచివాలయాల మండల కన్వీనర్ సయ్యద్ జబీవుల్లా రూ.1000, ద్వితీయ స్థానంలో నిలిచిన ఎ.సాంబశివరావుకు రూ. 600ను ఎంపీడీవో వై.వి.నాగేశ్వరప్రసాద్, తృతీయ స్థానంలో నిలిచిన జె.మహేంద్రనాయక్‌కు రూ.400 అందించారు. ఎంఈవో పి.ఆంజనేయులు, వెంకటాద్రిపాలెం పీహెచ్‌సీ డాక్టర్ చంద్రశేఖర్, ఎస్సై ఎం.వి.రాజేష్, వీఆర్వో రామారావు నాయక్, డి.శివాచారి, పీడీలు శ్రీనివాస్, బ్రహ్మనాయక్, రాజు నాయక్, జ్యోతి, సుభాషిణి పాల్గొన్నారు.

కంభం: ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా మంగళవారం కందులాపురం కూడలి నుంచి 5కె రన్ నిర్వహిస్తామని ఎంపీడీఓ ప్రసాద్ బాబు తెలిపారు. సచివాలయాల పరిధిలోని పురుషులకు, మహిళలకు రెండు గ్రూపుల ప్రకారం 228 గ్రూపులకు సంబంధించి ఐదు రకాల ఆటల పోటీలను ప్రభుత్వ జూనియర్ కళాశాల, జంగంగుంట్ల జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల, పెద్దనల్లకాల్వ, తురిమెళ్ల, రావిపాడు క్రీడామైదానాల్లో నిర్వహిస్తారన్నారు.



యర్రగొండపాలెం: మారథాన్ రన్‌ను ప్రారంభిస్తున్న నాయకులు